www.siridaily.com
RNI TG TEL/ 26/A0381

# సిరి

People's Voice వార్తపత్రిక

సోమవారం
16-03-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 85

MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 10

# పార్కుల సుందరీకరణకు కృషి

- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- 37 లక్షల రూపాయలతో ఆల్విన్ కాలనీ, శాంతినగర్ కాలనీ పార్కుల సుందరీకరణ

2






## అలంకారప్రాయంగా
# తడి,పొడి చెత్త సేకరణ కేంద్రాలు

- తయారీకి నోచుకోని సేంద్రియ ఎరువులు
- ఆదాయ వనరులు అన్నది ఉత్తి మాటే
- నూతన సర్పంచులు వినియోగంలోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

4

వెల్దుర్తి మండలంలోని అన్ని గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తడి, పొడి, చెత్త వేరు చేసేందుకు గాను సెగ్రిగేషన్ షెడ్లను మంజూరు చేసి నిర్మాణం చేపట్టింది. గత ప్రభుత్వం ప్రవేశపెట్టినప్పటికీ ప్రస్తుత ప్రభుత్వం కూడా గ్రామాలలో ఈ విధానాన్ని అనుసరిస్తుంది. గ్రామాల్లో ఎక్కడ చెత్త కనిపించకుండా ఎప్పటికప్పుడు డంపింగ్ యార్డులకు చేర్చి సెగ్రిగేషన్ షెడ్యూల్లో తడి, పొడి చెత్తలను వేరుచేసి కంపోస్టు ఎరువులను తయారుచేసి గ్రామపంచాయతీలకు ఆర్థిక వనరులు సమకూర్చేలా చర్యలు చేపట్టింది. జిల్లావ్యాప్తంగా కొన్ని గ్రామాల్లో మాత్రమే సేంద్రియ ఎరువులను తయారు చేస్తున్నారు. ఎక్కువ గ్రామాల్లో నిరుపయోగంగా ఉంటున్నాయి. సెగ్రిగేషన్ షెడ్ల నిర్మాణ ఉద్దేశం మంచిదైనప్పటికీ ఆచరణలో కార్యరూపం దాల్చకపోవడంతో లక్ష్యం దెబ్బతింటుంది. గ్రామాలు, పట్టణాల్లో సైతం వీటిని నిర్మించారు. తడి, పొడి,చెత్త వేరు చేసేందుకు ఇంటింటికి బుట్టలు, చెత్త సేకరించే విషయమై ప్రజలకు అవగాహన కూడా కల్పించారు.

-వెల్దుర్తి, (సిరి న్యూస్ )

## రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బకాయిలను చెల్లించాలి

- మాజీ మంత్రి హరీష్ రావు

3



## స్వయం ఉపాధి పథకాలకై దరఖాస్తుల ఆహ్వానం

- ఆన్లైన్ దరఖాస్తుల స్వీకరణ చివరి ఈనెల 24 వరకు
- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



2



# ప్రజా ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలి!

- ఈసారైనా కెసిఆర్ అసెంబ్లీకి రావాలి
- మూసీ పై కేటీఆర్ ప్రజెంటేషన్ హాస్యాస్పదం
- రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- సంగారెడ్డి ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ

3

సంగారెడ్డి, (సిరి న్యూస్): బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఇప్పటికైనా అసెంబ్లీ సమావేశాలకు హాజరై ప్రభుత్వానికి మంచి సలహాలు ఇవ్వాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. ఆదివారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఇచ్చిన ఇఫ్తార్ విందులో ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహతో కలిసి మంత్రి వెంకటరెడ్డి పాల్గొన్నారు.



# పాడే మోసిన ఎమ్మెల్యే

- రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలకు అండగా ఉంటా
- అంత్యక్రియల ఖర్చులు అందజేసిన ఎమ్మెల్యే
- బూర్గుపల్లి మృతుల కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తా
- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు

2

# స్వయం ఉపాది పథకాలకై దరఖాస్తుల ఆహ్వానం

- **ఆన్లైన్ దరఖాస్తుల స్వీకరణ చివరి ఈనెల 24 వరకు.**
- **మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**మెదక్, మార్చి15(సిరిన్యూస్)** స్వయం ఉపాధి పథకాలకు అర్హులైన అభ్యర్థులు ఈనెల 24 వరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ అన్నారు.జిల్లా షెడ్యూల్డు కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం లి..మెదక్ జిల్లాలో 2025-26 వార్షిక ప్రణాళిక అమలు చేయుటకు రూ.236.60 లక్షలతో 249 మంది లబ్దిదారులకు ఆర్థిక సహాయము చేయుటే లక్ష్యముగా నిర్ణయించడం జరిగినదన్నారు. రవాణా రంగం: ఈ వి ద్విచక్రవాహనములు యూనిట్ విలువ 1.00 లక్ష రూపాయలకు గాను (119), యూనిట్లు, ఈ వి ఆటో రిక్షాలు (ఎలక్ట్రిక్) వాహనములు యూనిట్ విలువ 3.00 లక్షల రూపాయలకు గాను (59) యూనిట్లు మెదక్ జిల్లాకు లక్ష్యముగా నిర్ణయించడం జరిగినదన్నారు. వ్యవసాయ రంగము పథకము క్రింద సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్ యూనిట్ విలువ 3.00 లక్షల రూపాయలు నుండి 7.00 లక్షల రూపాయలు (12) యూనిట్లు లక్ష్యముగా నిర్ణయించడం జరిగినదనీ తెలిపారు. ట్రైనింగ్ ప్రోగ్రామ్: స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ క్రింద (59) యూనిట్లు లక్ష్యముగా నిర్ణయించడం జరిగిందన్నారు. పైన పేర్కొన్న అన్ని పథకాలకు రూ.1.00 లక్షలోపు యూనిట్ విలువ వాటికీ 90% సబ్సిడి, రూ.1.00 నుండి 2.00 లక్షల లోపు యూనిట్ విలువ వాటికీ 80% సబ్సిడి.. రూ.2.00 లక్షల నుండి 4.00 లక్షల వరకు యూనిట్ విలువ వాటికీ 70% సబ్సిడీ, రూ.4.00 లక్షల పైన ఉన్న యూనిట్ విలువనకు 60% సబ్సిడీ మించకుండా అందజేస్థామన్నారు. చదువుకొని నిరుద్యోగులుగా ఉన్న అభ్యర్థులు షెడ్యూల్డు కులాల కార్యాచరణ ప్రణాళిక ద్వారా ఆర్థిక సహాయము పొందుటకు www.tgobmms.cgg.gov.in వెబ్ సైట్ లో లబ్దిదారులు తమ వివరాలు (ఆధార్ కార్డు, ఆదాయం, రేషన్ కార్డ్, కులధృవీకరణ పత్రము, ఫోటో, సదరము సర్టిఫికేట్, డ్రైవింగ్ లైసెన్స్ మరియు పట్టాదారు పాస్ బుక్) తో నమోదు చేసుకోవాలనీ, వయస్సు జూలై 1 నాటికి 21 నుండి 50 సంవత్సరాల వరకు ఉండాలని తెలిపారు.వ్యవసాయ పథకాలకు జూలై 1 నాటికి 21-60 సంవత్సరాలు స్వయం ఉపాధి కార్యక్రమాల కోసం నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమానికి 18 నుండి 45 సంవత్సరాలు మరియు వేతన ఉపాధి కార్యక్రమాలకు 18 నుండి 35 సంవత్సరాలు. గత 5 సంవత్సరములలో ఎస్సీ కార్పొరేషన్ నుండి లబ్ది పొందిన కుటుంబాల వారు అనర్హులు. స్వయం ఉపాది పథకాలకు గ్రామీణ ప్రాంతాల వారికి రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల వారికి రూ.2.00 లక్షల వరకు ఆదాయం ఉన్నవారు అర్హులు అన్నారు. దరఖాస్తులు తేది:24.03.2026 లోపు ఆన్ లైన్లో దరఖాస్తు చేసే, హార్డ్ కాపీలను పూర్తి చేసి సంబంధిత మండల పరిషత్తు అభివృద్ధి అధికారి/ మున్సిపల్ కమీషనర్ కార్యాలయాల్లో సమర్పించాలి. జిల్లా స్థాయి కమిటీ ద్వారా లబ్దిదారులను ఎంపిక చేయడం జరగుతుందనీ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు.







# పాడే మోసిన ఎమ్మెల్యే

- **రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలకు అండగా ఉంటా**
- **అంత్యక్రియల ఖర్చులు అందజేసిన ఎమ్మెల్యే**
- **బూర్గుపల్లి మృతుల కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తా**
- **మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు**

**మెదక్, మార్చి15(సిరిన్యూస్)** కోల్చారం మండలం రాంపూర్ గ్రామ శివారులో జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు అండగా ఉంటానని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. ఆదివారం హవేలి ఘనపూర్ మండలంలోని బూరుగుపల్లి గ్రామానికి చెందిన కలాలి అమృత గౌడ్, రిషి వర్ధన్ గౌడ్,బోగుడ భూపతిపూర్ గ్రామానికి చెందిన గోకని సాయ గౌడ్ మృతి చెందిన విషయం తెలిసిందే.మెదక్ ఎమ్మెల్యే ఆదివారం వారి ఇద్దరి పిల్లలకు ఒక్కొక్కరికి రూ 25 వేల చొప్పున ఇద్దరికి రూ 50 వేల ఫిక్స్డ్ డిపాజిట్ చేశారు.మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఈ ఘటన పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆదివారం రెండు కుటుంబాలను పరామర్శించి మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం అంతిమయాత్రలో పాల్గొని పాడే మోశారు. వారి కుటింబికులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని సూచించారు.కుటుంబ సభ్యుల బాధను చూసి భావోద్వేగానికి గురయ్యారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం అత్యంత బాధాకరమని అన్నారు.రెండు గ్రామాల మృతదేహాల అంత్యక్రియల ఖర్చులను మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు భరిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొండయ్య గారి పరశురాం గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్,సర్పంచ్ సాయిలు, గుండారం కిరణ్ గౌడ్ మండల పార్టీ నాయకులు మహేందర్ రెడ్డి, బాలకిషన్ రావ్, సాయి బాబా, తదితరులు పాల్గొన్నారు.



# పార్కుల సుందరీకరణకు కృషి

- **పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **37 లక్షల రూపాయలతో ఆల్విన్ కాలనీ. శాంతినగర్ కాలనీ పార్కుల సుందరీకరణ**

**పటాన్ చెరు, మార్చి 15, (సిరి న్యూస్):** పటాన్ చెరు డివిజన్ పరిధిలోని పార్కుల సుందరీకరణ అభివృద్ధి పనులకు ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ, శాంతి నగర్ కాలనీలలో గల పార్కుల అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు పార్కుల అభివృద్ధి కోసం ప్రభుత్వం 37 లక్షల రూపాయల నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. ప్రతి పార్కులో వివిధ రకాల మొక్కలు, కుర్చీలు, చిన్న పిల్లలు ఆడుకునేందుకు ఆట వస్తువులు ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు నరసింహ రెడ్డి, నర్రా బిక్షపతి, అంజిరెడ్డి, షకీల్, రాజు, వెంకటేష్, సుధాకర్, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు. నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

### 2 కోట్ల రూపాయలతో మినీ ఫంక్షన్ హాల్

పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ప్రజల సౌకర్యార్థం మినీ ఫంక్షన్ హాళ్లు నిర్మిస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ కాలనీలో రెండు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులకు ఆదివారం ఉదయం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు అతి తక్కువ ధరలో ఫంక్షన్ హాళ్లు అందించాలన్న లక్ష్యంతో మినీ ఫంక్షన్ హాళ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పట్టణపుర ప్రముఖులు, సీనియర్ నాయకులు, అంబేద్కర్ సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.







# ప్రజా ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలి!

- ఈసారైనా కెసిఆర్ అసెంబ్లీకి రావాలి
- మూసి పై కేటీఆర్ ప్రజెంటేషన్ హాస్యాస్పదం
- రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- సంగారెడ్డి ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ



**సంగారెడ్డి, మార్చి 15 (సిరి న్యూస్):** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఇప్పటికైనా అసెంబ్లీ సమావేశాలకు హాజరై ప్రభుత్వానికి మంచి సలహాలు ఇవ్వాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. ఆదివారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఇచ్చిన ఇఫ్తార్ విందులో ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహాతో కలిసి మంత్రి వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ..తెలంగాణ ప్రజల తరపున కేసీఆర్ కి ఒకటే విజ్ఞప్తి చేస్తున్నానని, అసెంబ్లీ సమావేశాలకు వచ్చి మాజీ సీఎం కేసీఆర్ మా ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. గత అసెంబ్లీ సమావేశాల్లో కేసీఆర్ ఇలా వచ్చి అలా వెళ్లిపోయారని విమర్శించారు. ఈసారైనా కేసీఆర్ అసెంబ్లీకి రావాలని కోరుకుంటున్నానని తెలిపారు. తెలంగాణ కోసం ఆనాడు అధికార పార్టీలో ఉండి నేను సస్పెండ్ అయ్యానని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్లో వైసీపీకి 11 సీట్లు వచ్చాయి.. వారికి ప్రతిపక్ష హోదా లేదన్నారు. మా ప్రభుత్వం మీకు ప్రతిపక్ష హోదా ఇచ్చాం..కేసీఆర్ ఇచ్చే సలహాలు, సూచనలు స్వీకరిస్తామని తెలిపారు. మేము మంచి పనులు చేసినవి కేసీఆర్ చెబితే ఆయనకే గౌరవం పెరుగుతుందని అన్నారు.



### కేటీఆర్ ప్రజెంటేషన్ నవ్వొస్తుంది..

మూసీ నదిపై కేటీఆర్ ప్రజంటేషన్ ఇస్తే నవ్వు వస్తుందని మంత్రి కోమటిరెడ్డి విమర్శించారు. మూసితో నల్గొండ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఫ్లోరైడ్ సమస్యతో ఎన్ని ఇబ్బందులు పడ్డామో నల్గొండ ప్రజలకు తెలుసన్నారు. ఆనాడు కేసీఆర్ ఇచ్చే దొడ్డు బియ్యం ఎవ్వరూ తినలేదు...రేషన్ డీలర్లకే అమ్ముకున్నారని ఆరోపించారు. మా ప్రభుత్వంలో తెల్లకార్డు కలిగిన ప్రతి ఒక్కరికి సన్న బియ్యం ఇస్తున్నామని మంత్రి తెలిపారు. అనంతరం మంత్రులు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కార్, టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, నాయకులు తోఫాజ అనంత కిషన్, కూన సంతోష్, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బకాయిలను చెల్లించాలి

- మాజీ మంత్రి హరీష్ రావు

**సిద్దిపేట మార్చి15:( సిరి న్యూస్)**35సంవత్సరాలు కష్టపడి పనిచేసి రిటైర్ అయిన ప్రభుత్వ ఉద్యోగులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్డ మీదకు తీసుకువచ్చారని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు.సిద్దిపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు మద్దతుగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎన్నికల ముందు పెండింగ్ డీఏలు, బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు వాటిని అమలు చేయడం లేదని విమర్శించారు.రిటైర్డ్ ఉద్యోగులు తమకు రావాల్సిన సుమారు పదివేల కోట్ల బకాయిలు ఇవ్వాలని అడుగుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. బడా కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లిస్తున్నారని, ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలకు ఖర్చు చేస్తున్నారని, కానీ ఉద్యోగులకు మాత్రం ఇవ్వడం లేదని ఆరోపించారు.రిటైర్డ్ పెన్షన్ బెనిఫిట్లు ఆలస్యం కావడంతో ఇప్పటికే 60 మంది మరణించారని, వారి మరణాలకు ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయంలో రిటైర్ అయిన ఉద్యోగులకు నెల రోజుల్లోనే బెనిఫిట్లు చెల్లించామని ఆయన పేర్కొన్నారు.ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం మూడు లక్షల కోట్ల బడ్జెట్ పెడుతుండగా, అందులో కనీసం పది వేల కోట్లను రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల చెల్లింపులకు కేటాయించాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. ఉద్యోగులు సంఘటితం అయి తమ హక్కుల కోసం పోరాటం కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు.










# అలంకారప్రాయంగా తడి,పొడి చెత్త సేకరణ కేంద్రాలు

- తయారీకి నోచుకోని సేంద్రియ ఎరువులు
- ఆదాయ వనరులు అన్నది ఉత్తి మాటే
- నూతన సర్పంచులు వినియోగంలోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

**వెల్దుర్తి, మార్చ్ 15, (సిరి న్యూస్ ):** వెల్దుర్తి మండలంలోని అన్ని గ్రామాలను పరిశుభ్రంగా తీర్చి దిద్దేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తడి, పొడి, చెత్త వేరు చేసేందుకు గాను సెగ్రిగేషన్ షెడ్లను మంజూరు చేసి నిర్మాణం చేపట్టింది. గత ప్రభుత్వం ప్రవేశపెట్టినప్పటికీ ప్రస్తుత ప్రభుత్వం కూడా గ్రామాలలో ఈ విధానాన్ని అనుసరిస్తుంది. గ్రామాల్లో ఎక్కడ చెత్త కనిపించకుండా ఎప్పటికప్పుడు డంపింగ్ యార్డులకు చేర్చి సెగ్రిగేషన్ షెడ్యూల్లో తడి, పొడి చెత్తలను వేరుచేసి కంపోస్టు ఎరువులను తయారుచేసి గ్రామపంచాయతీలకు ఆర్థిక వనరులు సమకూర్చేలా చర్యలు చేపట్టింది. జిల్లావ్యాప్తంగా కొన్ని గ్రామాల్లో మాత్రమే సేంద్రియ ఎరువులను తయారు చేస్తున్నారు. ఎక్కువ గ్రామాల్లో నిరుపయోగంగా ఉంటున్నాయి. సెగ్రిగేషన్ షెడ్ల నిర్మాణ ఉద్దేశం మంచిదైనప్పటికీ ఆచరణలో కార్యరూపం దాల్చకపోవడంతో లక్ష్యం దెబ్బతింటుంది. గ్రామాలు, పట్టణాల్లో సైతం వీటిని నిర్మించారు. తడి, పొడి,చెత్త వేరు చేసేందుకు ఇంటింటికి బుట్టలు, చెత్త సేకరించే విషయమై ప్రజలకు అవగాహన కూడా కల్పించారు.

### గ్రామపంచాయతీకి ఒక ట్రాక్టర్ ఉన్న ఫలితం శూన్యం

పకడ్బందీగా చెత్తను డంపింగ్ యార్డ్, సెగ్రిగేషన్ షెడ్లకు చేర్చేందుకు ప్రతి గ్రామపంచాయతీకి ఒక ట్రాక్టర్ను కూడా మంజూరు చేశారు. సదరు ట్రాక్టర్ ద్వారా గ్రామాల్లో చెత్తను సేకరించి డంపింగ్ యార్డుల వద్ద కుప్పగా పోసి ఆ తర్వాత తడి, పొడి,చెత్తలను వేరుచేసి సేంద్రియ ఎరువును తయారు చేసే లక్ష్యంగా గ్రామాలకు ఆదాయ వనరులను సమకూర్చుకునే దిశగా ప్రభుత్వం తీసుకున్న చర్యలు పూర్తి స్థాయిలో అమలు జరగడం లేదు.

### జనవాసాలకు దూరంగా షెడ్లు ఏర్పాటు

జనవాసాలకు దూరంగా గ్రామ శివారులో వీటిని ఏర్పాటు చేశారు. తడి, పొడి, చెత్తను ఆరబెట్టేందుకు డ్రైయింగ్ ప్లాంట్స్, స్టోర్ రూమ్లను ఏర్పాటు చేశారు. పాచిపోయిన ఆహారం, కుళ్ళిన కూరగాయలు, ఆకుకూరలు తడి చెత్త డబ్బాలో వేయాలి. చిత్తు కాగితాలు, తుప్పు పట్టిన వస్తువులు, కలప, ప్లాస్టిక్ తదితర వాటిని పొడి చెత్త డబ్బాలలో వేయాలి. గ్రామాల్లో అవగాహన కల్పించి చెత్త డబ్బాలను కూడా పంపిణీ చేశారు. ప్రతి వార్డులో సేకరించిన తడి, పొడి, చెత్తను సేంద్రియ ఎరువుకు వినియోగించనున్నారు. పోడి చెత్తను 'ప్లాంట్ కు తరలిస్తారు. తడి చెత్త ను వర్మి కంపోస్టు ఎరువుగా తయారుచేసి కొద్ది రోజులు నిల్వ ఉంచి ఎరువుగా మార్చి రైతులకు విక్రయిస్తారు. అధిక గ్రామాల్లో సేంద్రీయ ఎరువులను తయారు చేయకపోవడంతో గ్రామ పంచాయతీలకు ఆదాయ వనరులు తగ్గుతున్నాయి. సెగ్రిగేషన్ షెడ్లు నిరుపయోగంగా ఉంటున్నాయి. ఒక్కొక్క షెడ్డు కు రూపాయలు లక్షల్లో వెచ్చించి నిర్మించారు. అధికారులు ఎప్పటికప్పుడు కంపోస్టు ఎరువు లను తయారు చేయాలని ఆదేశిస్తున్నారు. గ్రామాల్లో జనాభాకు అనుగుణంగా గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులు లేరు. ఏ గ్రామంలో చూసిన జనాభాకు అనుగుణంగా నలుగురు, ఐదుగురు గ్రామపంచాయతీ కార్మికులు పనిచేస్తున్నారు. ఎక్కువ శాతం మంది మల్టీపర్పస్ కార్మికులుగా పనిచేస్తూ తక్కువ వేతనాన్ని పొందుతున్నారు. నెలకు రూపాయలు 9500 మాత్రమే చెల్లిస్తుండడంతో మల్టీ పర్సన్ వర్కర్ గా పనిచేసేందుకు ఎవరు ముందుకు రావడం లేదు. నెలవారీగా వేతనాలు ఇవ్వకపోవడంతో ఉన్నవారు కూడా వెళ్ళిపోతున్నారు. దీంతో కంపోస్టు ఎరువును తయారు చేయడం గ్రామపంచాయతీ అధికారులకు ఇబ్బందిగా మారింది. నిర్మించిన సెగ్రిగెషన్ షెడ్లు వృధాగా ఉంటున్నాయి. గ్రామపంచాయతీలకు ఆదయ వనరులు తగ్గుతున్నాయి. కొన్ని గ్రామాల్లో స్థలాలు లేక ఇరుకు స్థలాల్లో సెగ్రిగేషన్ షెడ్లను నిర్మించారు. సదరు ప్రాంతాల్లో కంపోస్టు ఎరువు తయారు చేయడం ఇబ్బందిగానే ఉంది. దీనితో ప్రభుత్వ లక్ష్యం నెరవేరనట్లు అయింది. ప్రస్తుతం నూతనంగా సర్పంచులు పదవి బాధ్యతలు చేపట్టడంతో సెగ్రిగేషన్ షెడ్ల నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి వాటిని పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకొచ్చి ఆదాయ వనరులుగా మార్చాలని పలువురు కోరుతున్నారు.





# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మరణించడం చాలా బాధాకరం





- **బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మదేవేందర్ రెడ్డి**

**మెదక్ మార్చి,15(సిరిన్యూస్)** కొల్చారం మండలం రాంపూర్ వద్ద జాతీయ రహదారిపై (శనివారం) జరిగిన రోడ్డు ప్రమాదంలో హవేలీఘనపూర్ మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన తండ్రి-కుమారుడు అమృత్ గౌడ్, రిషి వర్దన్ గౌడ్, అలాగే వారి అల్లుడు సాయి గౌడ్ మృతి చెందడం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.ఈ విషయం తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మదేవేందర్ రెడ్డి ఆదివారం బూరుగుపల్లి గ్రామానికి చేరుకుని అమృత్ గౌడ్, రిషి వర్ధన్ గౌడ్ పార్థివ దేహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బోగుడ భూపతిపూర్ గ్రామానికి చెందిన సాయి గౌడ్ మృతదేహానికి నివాళులు అర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఒకే ప్రమాదంలో తండ్రి, కుమారుడు, అల్లుడు ప్రాణాలు కోల్పోవడం చాలా దురదృష్టకరమని అన్నారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని పేర్కొంటూ బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వీరి కుటుంబ సభ్యులకు చేరి రూ. 10000 వేల రూపాయల చొప్పున 20000 వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు.వీరి వెంట బూరుగుపల్లి మాజీ సర్పంచ్ చెన్న గౌడ్,హవెలి ఘనపూర్ సర్పంచ్ సాయిలు, నాయకులు బాలరాజ్, రవీందర్ గౌడ్,సాప.సాయిలు, రాంచంద్రం రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# ప్రగతి ప్రణాళిక కార్యక్రమం




**తూప్రాన్ మార్చ్ 15 సిరి న్యూస్** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో కమిషనర్ గణేష్ రెడ్డి ఆదివారం రోజు సిబ్బందితో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమీషనర్ పాతూరి గణేష్ రెడ్డి 4వ వార్డు లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమం వార్డు కౌన్సిలర్ జైపాల్ నాయక్ 7వ వార్డు కౌన్సిలర్ మన్నే స్వామి వార్డుల ప్రజలను భాగస్వామ్యం చేసి పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు కార్యాలయ శానిటేషన్ సిబ్బందికి పిపిఈ కిట్స్ అందించారు పలు వార్డులలో వీధి కుక్కలను పట్టి స్టెరిలయిజేషన్ కేంద్రానికి తరలించారు 2వ వార్డులో ప్రజారోగ్య దృశ్య కారుణ్య హాస్పిటల్ వైద్య సిబ్బంది సహకారంతో హెల్త్ క్యాంపు నిర్వహించారు కమీషనర్ పాతూరి గణేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు పరిసరాలు పరిశుభ్రతగా ఉండేలా శ్రద్ధ వహించి ఆరోగ్య సంరక్షణ జీవన శైలి ఉండుటకు జాగ్రత్త వహించాలని కోరారు..

# పంచముఖ ఆంజనేయ స్వామి క్షేత్రంలో ప్రత్యేక పూజలు



**రామచంద్రాపురం, మార్చి 15 (సిరి న్యూస్):** పటాన్‌చెరు నియోజకవర్గం భారతినగర్ డివిజన్ ఎల్.ఐ.జి బస్ స్టాప్ ప్రాంగణంలో ఉన్న శ్రీ కార్యసిద్ధి పంచముఖ ఆంజనేయ స్వామి క్షేత్రంలో జరుగుతున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలకు పటాన్‌చెరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి, భారతినగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ గణపతి సచ్చిదానంద స్వామిజీ మరియు శ్రీ శ్రీ శ్రీ దత్త విజయానంద తీర్థ స్వామిజీ వారి దివ్య సన్నిధిలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఆశీస్సులు తీసుకుని భక్తులతో కలిసి పూజల్లో పాల్గొన్నారు. ఆలయంలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మరింతగా అభి వృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుంటా



- **మ్యాక్ సొసైటీలో కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి సేవలకు ఘన అభినందనలు**

**రామచంద్రాపురం, మార్చి 15 (సిరి న్యూస్):** ప్రజల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండి సేవలు అందిస్తానని భారతినగర్ డివిజన్ కార్పొరేటర్ వెన్నవరం సింధు ఆదర్శ్ రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు నియోజకవర్గం భారతినగర్ డివిజన్ పరిధిలోని మ్యాక్ సొసైటీ కాలనీలో కార్పొరేటర్‌గా పది సంవత్సరాల ప్రజాసేవ పూర్తి చేసుకున్న సందర్భంగా కాలనీ నివాసితులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి ఆమెను ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సింధు ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల విశ్వాసం వల్లే తాను ఇంతకాలం ప్రజలకు సేవ చేసే అవకాశం లభించిందన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ప్రజల ఆశీస్సులతో ముందుకు సాగుతానన్నారు. కాలనీ నివాసితులు మాట్లాడుతూ ప్రజలకు దగ్గరగా ఉంటూ సేవలు అందిస్తున్న ప్రజా ప్రతినిధిగా సింధు ఆదర్శ్ రెడ్డి నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మ్యాక్ సొసైటీ జనరల్ సెక్రటరీ నందగోపాల్, డైరెక్టర్ సుబ్రమణ్యం, మాజీ డైరెక్టర్లు, సొసైటీ సభ్యులు, యువత, మహిళలు పాల్గొన్నారు.




### మూడేళ్లలో నార్సింగి ని అభివృద్ధిలో

## జిల్లాలో ముందంజలో నిలుపుతాం

**నార్సింగి, మార్చి 15 (సిరి న్యూస్) :** రాబోయే మూడు సంవత్సరాల్లో జిల్లా లోనే నార్సింగిని అభివృద్ధిలో తొలి స్థానంలో నిలిపేలా చర్యలు తీసుకుంటామని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని 5, 10, 13 వార్డుల్లో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద మంజూరైన రూ.25 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు సర్పంచ్ ఆకుల సుజాత-మల్లేశ్ గౌడ్ ఆధ్వర్యంలో భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది నార్సింగి కి దాదాపు రూ.90 లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టామని, అదేవిధంగా 96 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి నిర్మాణం కొనసాగుతోందని తెలిపారు. ప్రస్తుతం మరో రూ.25 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని అన్నారు. వంద శాతం సీసీ రోడ్లు నిర్మించడం, ఇళ్లు లేని పేదలు లేకుండా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, చెరుకు శ్రీనివాస్ రెడ్డి లకు సర్పంచ్ ఆకుల సుజాత, ఉపసర్పంచ్ యెన్నం రాజేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ అభివృద్ధికి ఇంకా నిధులు అవసరము ఉన్నాయని, చెరుకు శ్రీనివాస్ రెడ్డి కృషి చేసి మరిన్ని నిధులు మంజూరు చేయాలని కోరారు. అనంతరం చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కందరి నవీన్, జీవిత రాజు, ఆటో జానీ, కటికె రాజేందర్, ఆకుల నరేష్, బాచి స్వామి, మాజీ వైస్ ఎంపీపీ ఆకుల మల్లేశ్ గౌడ్, జామియా మస్జిద్ కమిటీ అధ్యక్షుడు చాంద్ ఖురేషి, నాయకులు బక్కన్నగారి సంపత్ రెడ్డి, బాలరాజు గౌడ్, రాజేష్, జహీర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.



# ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి పెద్దపీట




- ఎమ్మెల్యే జిఎంఆర్
- పటాన్ చెరు లో ముస్లింలకు ఈద్ తోఫాల పంపిణీ

**పటాన్ చెరు, మార్చి 15, (సిరి న్యూస్):** పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని ముస్లిం మైనార్టీల సంక్షేమానికి, ఆర్థిక అభ్యున్నతికి పెద్ద పీట వేస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రంజాన్ పర్వదినం పురస్కరించు కొని, ఆదివారం పటాన్ చెరు డివిజన్ పరిధి లోని వివిధ మసీదుల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో రాష్ట్ర ప్రభుత్వం అందించిన రంజాన్ కానుకలను ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ముస్లింల ఆర్థిక అభివృద్ధికి పెద్ద పీట వేశారని తెలిపారు. రంజాన్ పండుగ రోజున నిరుపేద ముస్లింలు ఆనందోత్సాహాల మధ్య పండుగను నిర్వహించుకోవాలన్న లక్ష్యం తోనే కెసిఆర్ ప్రభుత్వం రంజాన్ కానుకల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ముస్లింల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ముస్లిం మత పెద్దలు లియాకత్ అలీ, అజ్మత్, మొయిన్, నర్రా భిక్షపతి, వెంకటేష్, ఇమ్రాన్, నాయకులు పాల్గొన్నారు.



### కట్ట మైసమ్మ జాతరలో పాల్గొన్న

## ఎమ్మెల్యే జిఎంఆర్



**రామచంద్రాపురం, మార్చి 15 (సిరి న్యూస్):** పటాన్‌చెరు నియోజకవర్గం తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఈదుల నాగులపల్లిలో గల శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మ దేవాలయంలో ఆదివారం నిర్వహించిన జాతర మహోత్సవం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ జాతర కార్యక్రమానికి పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, మాజీ జడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, సీనియర్ నాయకులు రాజ్ కుమార్, రమేష్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### వీరభద్ర భద్రకాళి. విఠలేశ్వర రుక్మిణి వినాయక నాగదేవత ఆంజనేయ స్వామి ఆలయాల ముస్తాబు



**కొల్చారం మార్చి 15 (సిరి న్యూస్ )** మండల కేంద్రమైన కొల్చారంలో ఒకే ప్రాంగణంలో వీరభద్ర భద్రకాళి రుక్మిణి విఠలేశ్వర సహిత వినాయక నాగదేవత ఆంజనేయ స్వామి ఆలయాలు వీరభద్ర ఆలయ కమిటీ దాతల సహకారంతో అన్ని ఆలయాల్లో నూతన రంగులతో విరాజిల్లిపోతుంది వారం రోజుల నుండి ఆదివారం నాడు అన్ని ఆలయాలు పూర్తి రంగులతో తీర్చిదిద్దడంతో భక్తులు గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు వీరభద్ర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిత్య పూజలతో పాటు ప్రసాద వితరణ కార్యక్రమాలు రోజువారిగా కొనసాగుతూనే ఉన్నాయి అందంగా ముస్తాబు చేయడంతో ఆధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది

### ఆర్ఆర్‌నగర్‌లో ఉచిత కంటి మూత్రపిండాల వైద్య శిబిరం విజయవంతం



**రామచంద్రాపురం, మార్చి 16 (సిరి న్యూస్):** రామచంద్రారెడ్డి నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి మరియు మూత్రపిండాల వైద్య శిబిరం సోమవారం విజయవంతంగా ముగిసింది. స్థానిక ప్రజలకు వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ శిబిరంలో పెద్ద సంఖ్యలో కాలనీ నివాసితులు పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. శిబిరంలో వైద్య నిపుణులు రోగులకు కంటి మరియు మూత్రపిండాల సంబంధిత పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి వైద్య సూచనలు ఇచ్చారు. కొందరికి తదుపరి చికిత్స కోసం ఆసుపత్రులకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన సంక్షేమ సంఘం ప్రతినిధులు, వాలంటీర్లకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

# డ్రగ్స్ మహమ్మారిని తరిమేద్దాం



**తూప్రాన్ మార్చ్ 15 సిటీ న్యూస్** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని 10 వ11వ వార్డులలో తూప్రాన్ ఎస్ఐ గంగరాజు పోలీస్ సిబ్బందితో అవగాహన సదస్సు నిర్వహించారు ఎస్ఐ గంగరాజు మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలని ముఖ్యంగా యువత ఎక్కువగా మత్తుకు ఆకర్షితులై గంజాయి హుక్క కోకేన్ మత్తు చాక్లెట్స్ మద్యం వాడుతున్నారని యువత ముఖ్యంగా చెడు వ్యసనాలకు ఆకర్షితులు కాకుండా ఉండాలని 15 సంవత్సరాల నుండి 25 సంవత్సరాలలోపు వారే అధికంగా గంజాయి సిగిరెట్లు మత్తు చాక్లెట్లు అధికంగా వాడకం జరుగుతుందని మత్తు కు దూరంగా ఉండాలని చదువు పైన తల్లిదండ్రుల కోసం వారి నమ్మకం కోసం ఎంతో కష్టపడి కని పెంచి చివరకు మత్తుకు బానిసై రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్న వారిని మనం చూస్తున్నాం మత్తులో జరిగే అనర్థాలు ఎన్నో ఉంటాయని యువత సహకరించి డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మూలించాలని పడాలపల్లి బ్రాహ్మణపల్లి వెంకటాపూర్ గ్రామాలలో సదస్సులు నిర్వహించి గ్రామస్తులను యువకులను మంచి మార్గంలో నడవాలని తల్లిదండ్రులకు సూచించేది ఏమనగా మొక్కై వంగనప్పుడు మ్రానై వంగునా అనే సామెతలు అందరికి తెలిసినవే పిల్లలు సరైన సమయానికి ఇంటికి రాలేని సందర్భాలు గమనించాలని మంచి నడివడికలు నేర్పాలని పిల్లల ప్రవర్తన ఎప్పటికప్పుడు గమనిస్తూ పెంచాలని ఏ మాత్రం పిల్లల పట్ల ఏమరుపాటుగా ఉంటే ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంటుందని తెలిపారు గ్రామాలలో చట్ట వ్యతిరేక కార్యక్రమాలు ఏవి ఉన్న మాకు సమాచారం ఇవ్వాలని తూప్రాన్ ఎస్ఐ గంగరాజు తెలిపారు కార్యక్రమంలో కరెంట్ డిపార్ట్మెంట్ వారు గ్రామ యువకులు ప్రజలు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల ఇంటి కల నెరవేరుతోంది

**వెల్దుర్తి,మార్చి 15, (సిరి న్యూస్):** వెల్దుర్తి మండలం ఉప్పు లింగాపూర్ గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై గృహప్రవేశంలో పాల్గొని ఇంటి యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సొంత ఇంటి కలను సాకారం చేయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గృహ వసతి కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల



మరియు పేదల సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు గౌరవప్రదమైన జీవనం కల్పించడం ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్ రెడ్డి, బంజరవి, నాయకులు తలారి అన్వేష్, మల్లేష్, సుధాకర్ గౌడ్, శేఖర్ గౌడ్, వెల్దుర్తి పట్టణ అధ్యక్షుడు అవుసుల మల్లేష్ చారి, మాజీ సర్పంచ్ గుత్తి కిషన్‌తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పేదవాడి సొంతింటి కళ కాంగ్రెస్ తోనే సాధ్యం



**సిద్దిపేట మార్చి 15( సిరి న్యూస్)** కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి సారాధ్యంలోనే ప్రతి పేదవాడి సొంతింటి కళ నెరవేరుతుందని నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ అన్నారు ఈ సందర్భంగా సిద్దిపేట నియోజకవర్గం,చిన్నకోడూరు మండలం చెర్లంకిరెడ్డిపల్లి గ్రామం లో చింతల లచ్చవ్వ మరియు సుద్దాల రాజవ్వ కు చెందిన రెండు ఇందిరమ్మ ఇండ్లను సిద్దిపేట నియోజకవర్గం ఇంచార్జ్ పూజల హరికృష్ణ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ రెండో విడుతల కూడా అర్హులైన నిరుపేదల అందరికి పక్కాగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు అంతేకాకుండా లబ్ధిదారులకు తమ సొంతింటి కళ నేరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వనీకి, సీఎం రేవంత్ రెడ్డిగారి జిల్లా ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకట స్వామి, నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ, మండల అధ్యక్షులు మీసం మహేందర్ కు కృతజ్ఞతలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉప అధ్యక్షులు సందబోయిన పర్శరాం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎదుగాని లహరి,కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాకాల భూపతి రెడ్డి,బీసీ సెల్ జిల్లా కార్యదర్శి చిక్కుడు అనిల్,sc సెల్ మండల మాజీ అధ్యక్షులు నముండ్ల వినోద్,యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు (వార్డ్ మెంబెర్) ఉడుతా జయంత్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి అజ్జు, యూత్ కాంగ్రెస్ నాయకులు చింతల రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు దుగ్యని వెంకటయ్య,తిమ్మాపురం అనిల్. గాలి పెల్లి నరసయ్య. బై రోజ్ రమేష్. సుద్దాల రాజు. దుగ్గేని శేఖర్ గొల్లపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 392వ వారం స్వచ్ఛభారత్ కార్యక్రమం



**తూప్రాన్ మార్చ్ 15 సిరి న్యూస్** తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో 392వ వారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ఆదివారం రోజు మినీ పార్కులో లో చేపట్టి పార్కులోని ముళ్ల పొదలను చెత్తాచెదారాన్ని తొలగించడంతో పాటు చీపుర్లతో ఊడ్చి శుభ్రపరిచి ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులను పంచాయతీ పాలకవర్గ సభ్యులతో కలిసి సర్పంచ్ ఘనంగా సన్మానించారు.ప్రభుత్వ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ తెలిపారు.. కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్వామి వార్డు సభ్యులు కృష్ణ తిరుపతి సరిత పరమేష్ గౌడ్ ఫీల్డ్ అసిస్టెంట్ కనకరాజు గోపాలమిత్ర అశోక్ మేకిన్ యువత పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు..

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత



**శివంపేట మార్చ్ 15 ( సిరి న్యూస్ )** శివ్వంపేట మండలంలోని పోతులబొగూడ గ్రామంలో కుమ్మరి సాయి కుమార్ ప్రమాదవశాస్తూ తో మృతి చెందిన విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త, ఆ కుటుంబాన్ని పరామర్శించి వారి సొంత నిధుల నుండి,10000 రూపాయలు ఆ కుటుంబానికి అందజేశారు.అలాగే అదే గ్రామానికి చెందిన కూల్చెల్మే పోచయ్య మృతి చెందారు ఆ కుటుంబాన్ని పరామర్శించి వారి సొంత నిధుల నుండి,5000 రూపాయల ఆ కుటుంబానికి అందజేశారు.శివ్వంపేట సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్, పత్రాల పెంటగౌడ్, పత్రాల ప్రశాంత్ గౌడ్, కుశం,పందుల వెంకటేష్, గద్దె బాబు,చాకలి రవి,పత్రాల స్వామి,మెట్టు బాబు,రాకేష్, చాపల రాజు,వినయ్, ఆకాష్‌గౌడ్ పాల్గొన్నారు.

# కొల్చారంలో ఆరవ వార్షికోత్సవం



**కొల్చారం మార్చి 15 సిరి(న్యూస్)** మండల కేంద్రమైన కొల్చారంలోని స్థానిక శివాలయంలో ఆరవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి రంగంపేట పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి ఆధ్వర్యంలో 333 లీటర్ల పెరుగుతో లింగానికి భక్తిశ్రద్ధలతో అభిషేకం నిర్వహించారు గ్రామ ప్రజలతో పాటు తదితర గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు ఆదివారం నాడు నిర్వహించిన కార్యక్రమానికి నుండి అపూర్వ స్పందన లభించింది ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో స్వామి వారి భక్తులు జూలకంటి కండక్టర్ సంగమేశ్వర్ తిమ్మన్నగారి ఆంజనేయులు గంగసాని రాజిరెడ్డి వనమాల అనిల్ ముత్యం రఘు పాల్వంచ రాజేందర్ రేగళ్ల నర్సింలు కుమార్ నితిన్ ఈశ్వరి సంధ్య వనిత పుష్ప గ్రామ పురోహితులు శ్రీనివాస్ శర్మ కృష్ణ శర్మ తదితరులు భక్తులు పాల్గొన్నారు

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.